ప్రజల మాట ప్రగతి బాట

ధర్మపురి నియోజకవర్గం



# కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం ఖాయం



మెట్‌పల్లి : శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

- కోరుట్లలో సంజయ్‌దే గెలుపు
- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- ముస్లిం, మైనార్టీ నాయకులతో సమావేశం

మెట్‌పల్లి, అక్టోబర్ 18: సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ధీమా వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. బుధవారం రాత్రి మెట్‌పల్లిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను పలువురు ముస్లిం, మైనార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిందన్నారు. తమ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి రావడం, కోరుట్ల ఎమ్మెల్యేగా తన తనయుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ మన్నే ఖాన్, నాయకులు అబ్దుల్ సత్తార్, అలీం, సలీం, నవాబ్ పాల్గొన్నారు.

### ఆలయాభివృద్ధికి కృషి చేస్తా

మారుతీనగర్, అక్టోబర్ 18 : తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డ తర్వాతే ఆలయాల అభివృద్ధి జరిగిందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. బుధవారం మెట్‌పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులతో సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు మహాజన్ నర్సింహులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 'కేసీఆర్ బీమా' చారిత్రాత్మకం

- రాష్ట్రంలో 90లక్షల కుటుంబాలకు లబ్ధి
- ప్రభుత్వ ఉద్యోగులు ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు
- వారంటీ లేనోళ్లు ఇచ్చే గ్యారెంటీలు నమ్ముదామా..?
- జగిత్యాల బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, అక్టోబర్ 18: 'బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో. ప్రజల మ్యానిఫెస్టో. దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ రూపొందించారు. ఇందులో కేసీఆర్ బీమా చారిత్రాత్మక పథకం. ఇది అమలైతే రాష్ట్రంలోని 90లక్షల పేద కుటుంబాలకు దీమాగా నిలుస్తుందని' జగిత్యాల బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జగిత్యాల మోతే రోడ్‌లో బీఆర్‌ఎస్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇప్పటిదాకా రాష్ట్రంలో 44లక్షల మంది రైతులకు రైతు బీమాను ప్రభుత్వం అమలు చేస్తున్నదని, ఏదైనా కారణంతో రైతు మరణిస్తే బీమా సొమ్ము రూ.5లక్షలు వారి కుటుంబాలకు అందజేస్తున్నదని చెప్పారు. రైతు తరపున ప్రభుత్వమే ఏటా రూ.4వేల కోట్ల ప్రీమియం చెల్లిస్తున్నదన్నారు. అయితే కొత్తగా అమలు చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించిన కేసీఆర్ బీమా.. పేదింటికి దీమానిస్తుందని చెప్పారు. గల్ఫ్ కార్మికులు, శ్రామిక వర్గాలు, ఇతర పనులు చేసుకునేవారందరికీ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇక రేషన్ దుకాణాల్లో ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందించడం గొప్ప ఆలోచన అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని 24వేల పాఠశాలలు, 1008 గురుకులాల్లో సన్నబియ్యంతో భోజనం పెడుతున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని కొనియాడారు. పింఛన్లలో తెలంగాణ దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నదన్నారు. ఇప్పటిదాకా దివ్యాంగులకు ఇస్తున్న రూ.4,016ను దశలవారీగా రూ.6,016కు పెంచుతామని, ఆసరా పింఛన్ రూ.2,016ను సైతం దశలవారీగా రూ.5,016కు పెరుగుతుందని చెప్పారు. రైతులకు సాగుకు పెట్టుబడి ఇస్తున్న ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదన్నారు. ప్రస్తుతం ఎకరాకు రెండు పసళ్లకు రూ.10వేలు ఇస్తున్నామని, ఎన్నికల తర్వాత రూ.16వేలు ఇవ్వనున్నట్లు వివరించారు. ఇప్పటిదాకా ఎస్సీ, ఎస్టీలకు, బీసీకు, మైనార్టీలకు గురుకులాలు ఏర్పాటు చేసుకున్నామని, మూడోసారి బీఆర్‌ఎస్ సర్కారు వస్తే 199 నియోజకవర్గాల్లో అగ్రవర్ణాల పేదల కోసం గురుకులాలు ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. పేద కుటుంబాలకు రూ.400కే సిలిండర్ అందజేస్తామన్నారు. బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ఇప్పుడున్న ప్రతి పథకాన్ని యథావిధిగా కొనసాగిస్తామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు వారంటీ లేదని, వారి పనైపోయిందని, ఇక వాళ్లు ఇచ్చే గ్యారెంటీలు నమ్ముదామా..? అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షాల గ్యారంటీ పథకాలకు గ్యారంటీ సీఎం అభ్యర్థి ఎవరైనా ఉన్నారా..? అని ఎద్దేవా చేశారు. నేనొక్కటే చెబుతున్నా.. తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ ఒక భరోసా అని చెప్పారు. దేశంలోనే ఇలాంటి పకడ్బందీ మ్యానిఫెస్టో ఇంతవరకు ఎవరూ ప్రకటించలేదని, ఒక్క బీఆర్‌ఎస్ పార్టీతో మాత్రమే సాధ్యమైందని జగిత్యాల ఎన్నికల ఇన్‌చార్జి మాజీ మంత్రి రాజేశం గౌడ్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయడం గొప్ప విషయమన్నారు. కాళేశ్వరం గ్రాండ్ సక్సెస్ ప్రాజెక్టు అని, వ్యవసాయ రంగం ఎంతో అభివృద్ధి చెందిందని, అలాగే సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయమని చెప్పారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు గట్టు సతీశ్, మాజీ జడ్పీటీసీ ముక్క శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, సీనియర్ నాయకులు దావా సురేశ్, సమిండ్ల శ్రీనివాస్, చెట్‌పల్లి సెధాకర్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

## మెట్‌పల్లిలో రూ.5.30 లక్షలు పట్టివేత

మెట్‌పల్లి, అక్టోబర్ 18: బండలింగాపూర్ శివారులోని గండి హనుమాన్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లో బుధవారం మధ్యాహ్నం పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో రూ.5.30 లక్షలు పట్టుబడ్డాయి. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పెల్లి వైపు నుంచి మెట్‌పల్లి మండలం బండలింగాపూర్‌కు వెళ్తున్న ఓ కారును తనిఖీ చేస్తుండగా, ఈ నగదు లభించింది. సీజ్ చేసి జిల్లా గ్రీవెన్స్ సెల్ అధికారులకు అప్పగించినట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు. కాగా, మల్లాపూర్ మండలం ఓబులాపూర్ శివారులో పోలీస్ చెక్‌పోస్టు వద్ద రూ.1.97 లక్షలు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు.

### బల్వంతాపూర్‌లో రూ.1.21 లక్షలు..

మల్యాల, అక్టోబర్ 18: జగిత్యాల –కరీంనగర్ ప్రధాన రహదారిపై గల బల్వంతాపూర్ క్రాస్ రోడ్ సమీపంలో మల్యాల సీఐ బిల్లా కోటేశ్వర్, ఎస్ కుమారస్వామి వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో రూ.1.21 లక్షలు పట్టుబడ్డాయని మల్యాల పోలీసులు తెలిపారు. ఇక్కడ సిబ్బంది తదితరులున్నారు.

## దుర్గాదేవీ మండలంలో లక్ష పుష్పార్చన

### హాజరైన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్ల రూరల్, అక్టోబర్ 18 : మాదాపూర్ గ్రామంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో దుర్గామాతకు లక్షపుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అలాగే నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, సర్పంచుల ఫోరం గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, ఎంపీటీసీ చేపూరి కృష్ణారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు గడ్డం ఆదిరెడ్డి, ఉపాధ్యక్షుడు పడాల లచ్చన్న, ఉప సర్పంచ్ గడ్డం మల్లారెడ్డి, యూత్ సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### బతుకమ్మ వేడుకలకు హాజరు

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 18: వెల్లుల్ల శివారు వీఆర్‌ఎం గార్డెన్స్‌లో మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాజరై ఆర్యవైశ్య సంఘ సభ్యులతో కలిసి కోలాటమాడారు.

### బీఆర్‌ఎస్ నాయకుల సమావేశం

పెగడపల్లి, అక్టోబర్ 18: నందగిరి గ్రామంలో బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిచేలా ప్రచారం చేపట్టాలని వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి నారెడ్డి రాజిరెడ్డి, సర్పంచ్ గాజుల రాకేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు ఆంజనేయులు, సీనియర్ నాయకులు గోలి సురేందర్‌రెడ్డి, తోట మోహన్‌రెడ్డి, ఆరెల్లి లక్ష్మీరాజం, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సొల్లేటి సంతోష్, పార్టీ గ్రామ అధ్యక్షుడు మాల రవి తదితరులున్నారు.

## దుర్గామాత మండపంలో ఎమ్మెల్యే పూజలు

రాయికల్, అక్టోబర్ 18: ఆలూరు గ్రామంలోని శ్రీ నవ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాభవానీ మాతను బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను నాయకులు శాలువాతో సత్కరించారు. ఆయన వెంట జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు ఎల్ రాజన్న, రాయికల్ మండలం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సోమిరెడ్డి సురేందర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు దీటి రాజారెడ్డి, గ్రామ అధ్యక్షులు చిలుక చంద్రశేఖర్, ఆలూరు రైతు బంధు కన్వీనర్ సూరతాని మల్లారెడ్డి, ఉప సర్పంచ్ రాజు పద్మ-వెంకటేశ్, మాజీ సర్పంచ్ చిలుముల గంగాధర్, భారతపు రాజేశ్, బండ అశోక్ తదితరులున్నారు.

జగిత్యాల రూరల్, అక్టోబర్ 18: మోరపల్లి గ్రామంలో శ్రీ దుర్గా సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మైపాల్ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు కట్ట రాజేందర్, నాయకులు కమలాకర్ రావు, రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకటేశ్, నరేశ్ గౌడ్, అనిల్, దేవయ్య, శ్రీను, నారాయణ, శరత్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## బీమా చెక్కు అందజేత

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18: డబ్బా గ్రామానికి చెందిన బైండ్ల వినిత్ విద్యుత్ షాక్‌తో మృతి చెందగా వారి కుటుంబానికి గాయత్రీ బ్యాంక్ ఆధ్వర్యంలో మంజూరైన రూ.లక్ష బీమా చెక్కును తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్, బ్యాంక్ అధికారులు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ శశిధర్‌చారి, తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్‌వోలకు పోలింగ్ సరళిపై అవగాహన

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 18 : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం బీఎల్‌వో, బీఎల్‌వో సూపర్‌వైజర్లకు పోలింగ్ సరళిపై తహసీల్దార్ ప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, వికలాంగుల వివరాలు, 80 సంవత్సరాల నిండి నడువలేని స్థితిలో ఉన్న ఓటర్లను గుర్తించి వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం, పోలింగ్ కేంద్రాల వరకు వాహనం ద్వారా తరలించడం, ఓటు హక్కు వినియోగించుకోవడం, ఎఎస్‌డీ జాబితా వివరాలు, వీవీపీ ఓటర్ల ఆన్‌లైన్ నమోదు చేయడం తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్ఐలు రమేశ్, గంగాధర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## గిరిజన శక్తి మండలాధ్యక్షుడిగా అంజానాయక్

పెగడపల్లి, అక్టోబర్ 18: పెగడపల్లి మండల గిరిజన శక్తి అధ్యక్షుడిగా మద్దులపల్లికి చెందిన అజ్మీరా అంజానాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం జరిగిన జిల్లా సదస్సులో అంజానాయక్‌కు జిల్లా బాధ్యుడు భుక్యా సంతోష్‌నాయక్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అంజానాయక్ మాట్లాడుతూ, గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూస్తూ, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



అంజానాయక్

## పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

ధర్మపురి, అక్టోబర్ 18: ధర్మపురి మండలం రాయపట్నం గ్రామానికి చెందిన బోడకుంటి రాజు కొద్ది రోజుల క్రితం మొబైల్ పోగొట్టుకోగా సీఈఐఆర్ యాప్ ద్వారా మొబైల్ కనుక్కొని ఎస్ఐ దత్తాద్రి బుధవారం బాధితుడికి అప్పగించారు. ఈ సందర్భంగా ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు రాజు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

మల్లాపూర్, అక్టోబర్ 18: గ్రామాల్లోని ఉపాధి హామీ పనుల అమలులో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని డీఆర్డీవో నరేశ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో 13వ విడుత సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా 20 నెలల క్రితం మండల వ్యాప్తంగా ఉపాధి హామీ శాఖ నిధులు రూ. 6.25 కోట్లతో గ్రామాల్లో చేపట్టిన పనులపై ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లోని ఉపాధి హామీ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులను నాణ్యతగా చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో కొంత మంది సిబ్బంది తమ విధుల్లో పూర్తిగా నిర్లక్ష్యం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తనిఖీల్లో పలు గ్రామాల్లో పనుల్లో జరిగిన అవకతవకలను గుర్తించి రూ. 62,752 నగదును రికవరీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే ప్రతి రోజు ఉపాధిహామీ కూలీల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఇక్కడ ఏపీడీ శివాజీ, జిల్లా అధికారులు ప్రసాద్, రాజేంద్రప్రసాద్, కృష్ణారెడ్డి, చిన్నయ్య, ఎంపీడీవో జగదీశ్, ఎస్సార్పీ తిరుపతి, ఏపీవో సతీశ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.